**This Question Paper consists of 20 questions and 8 printed pages.**

**8** పుటలున్న ఈ ప్రశ్నాపత్రములో **20** ప్రశ్నలున్నవి.

**Roll No.** | | | | | | | | | | | | | **Code No. 69/S/A/T**

రోల్ నెం. కోడ్ నెం.

**SET - A**

# TELUGU

# తెలుగు

# (205)

**Day and Date of Examination** ____________________

(పరీక్ష యొక్క తేది మరియు సమయము)

**Signature of Invigilators** **1.** ____________________

(ఇన్విజిలేటర్ల యొక్క సంతకము)

**2.** ____________________

**సూచనలు :**

**1.** అన్ని ప్రశ్నలకు మీకు ఇచ్చిన సమాధాన-పత్రంలో మాత్రమే సమాధనాలు రాయాలి.

**2.** ఈ ప్రశ్నాపత్రాన్ని చదవటానికి 15 నిమిషాల సమయం కేటాయించబడినది. ప్రశ్నాపత్రం మధ్యాహ్నం 02:15 గంటలకు పంపిణీ చేయబడుతుంది. మధ్యాహ్నం 02:15 నుండి 02:30 గంటల వరకు విద్యార్థులు ప్రశ్నాపత్రాన్ని మాత్రమే చదువుతారు మరియు ఈ వ్యవధిలో సమాధాన-పత్రం పై ఎలాంటి జవాబులు రాయరాదు.

**3.** అభర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.

**4.** ప్రశ్నాపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నాపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.

**5.** సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **(అ), (ఆ), (ఇ)** మరియు **(ఈ)** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.

**6.** సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని **కేటాయించలేదు**. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు వ్రాయాలి.

**7.** సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.

**8.** ప్రశ్నాపత్రం యొక్క కోడ్ నెం. **69/S/A/T, Set - A** సమాధాన పత్రం మీద రాయాలి.

# TELUGU

# తెలుగు

# (205)

సమయం : **3** గంటలు | గరిష్ఠ మార్కులు: **100**

గమనిక:

(1) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.

(2) ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.

(3) నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

## భాగం - అ

ప్రశ్న సంఖ్య 1: ఈ క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు **నాలుగు** సమాధానాలున్నాయి. **10 x 1 = 10 మా.** వాటిలో **సరైన** సమాధానమును గుర్తించి, దాని సంకేతాన్ని మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.

**1.a.** 'పుట్టలోన చెదలు పుట్టదా గిట్టాదా' అన్న కవి

(అ) బద్దెన (ఆ) వేమన

(ఇ) భర్తృహరి (ఈ) మారన

**1.b.** క్రింది పదాలను నిఘంటువు క్రమంలో కూర్చిన సమాధానాన్ని ఎన్నుకోండి.

(i) సౌభ్రాత్వం (ii) సహజీవనం (iii) సుగుణం (iv) సొగసు

(అ) (i)(iii)(iv)(ii) (ఆ) (ii)(i)(iv)(iii)

(ఇ) (iii)(ii)(iv)(i) (ఈ) (iv)(iii)(i)(ii)

**1.c.** నామధేయం అంటే

(అ) పేరు (ఆ) వస్తువు

(ఇ) మనిషి (ఈ) పశువు

**1.d.** పానుగంటివారి దృష్టిలో ఆంధ్రుడు పలుకదగిన మాట

(అ) ఆంగ్లము రాదని (ఆ) ఆంధ్రము వచ్చునని

(ఇ) ఆంధ్రము రాదని (ఈ) హిందీ రాదని

**1.e.** అర్జునుని శ్లేషోక్తికి మూలకందము

(అ) సుభద్ర యుక్తి చాతుర్యం (ఆ) ద్రౌపది మాట

(ఇ) సత్యభామ చాతుర్యం (ఈ) అర్జునుని తీర్థయాత్ర

**1.f.** విజయనగర సామ్రాజ్యంలోని గ్రామాధికారులు

(అ) బ్రాహ్మణులు (ఆ) క్షత్రియులు

(ఇ) శూద్రులు (ఈ) రెడ్లు

**1.g.** శాస్త్ర సాంకేతిక విప్లవంలో జ్ఞానాన్ని ఇతరులకు పంచే సాధనాలని ఇలా అంటారు.

(అ) వేదాలు (ఆ) వేదాంగాలు

(ఇ) సాంకేతిక సాధనాలు (ఈ) జ్ఞాన సాధకాలు

**1.h.** తుల్యభాగ జననం పాఠం రాసినవారు

(అ) శ్రీనాథుడు (ఆ) పోతన

(ఇ) నన్నయ్య (ఈ) తిక్కన

**1.i.** ఉల్క అంటే

(అ) ఉప్పు (ఆ) మంటలేని నిప్పు కణం

(ఇ) వర్షం (ఈ) భూమి

**1.j.** ఏరువాక అంటే

(అ) దుక్కి ప్రారంభించుట (ఆ) విత్తనాలు విత్తుట

(ఇ) బాణాసంచా కాల్చుట (ఈ) దేవి పూజ

ప్రశ్న సంఖ్య **2**: కింది వాక్యాల్లోని భావార్థం/సమాధానం అవునో, కాదో నిర్ణయించి మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి. **5 x 1 = 5 మా.**

**2.a.** అపారము అంటే తక్కువ. (అవును/కాదు)

**2.b.** గురువులు అంటే ఉపాధ్యాయులు. (అవును/కాదు)

**2.c.** ధరాధరము అంటే నది. (అవును/కాదు)

**2.d.** కీచులాడుట అంటే స్నేహంగా ఉండుట. (అవును/కాదు)

**2.e.** నిగళాలు అంటే సంకెళ్ళు. (అవును/కాదు)

ప్రశ్న సంఖ్య **3**: క్రింది పదాలను జతపరచండి. **5 x 1 = 5 మా.**

| **విభాగం - క** | **విభాగం - గ** |
|---|---|
| **3.a.** మహేంద్రోదయం | (అ) సుభాషిత త్రిశతి |
| **3.b.** తాళ్ళపాక తిమ్మక్క | (ఆ) నన్నయ్య భట్టు |
| **3.c.** భర్తృహరి | (ఇ) శ్రీనాథుడు |
| **3.d.** తుల్యభాగ జననం | (ఈ) దాశరథి |
| **3.e.** సౌపర్ణోపాఖ్యానం | (ఉ) ఊటుకూరు లక్ష్మీకాన్తమ్మ |

ప్రశ్న సంఖ్య **4**: క్రింది వాక్యాల్లోని ఖాళీలను సరైన పదాలతో పూరించండి **5 x 1 = 5 మా.**

**4.a.** నెనురా తెలంగాణ __________ తెగగొట్టి ఆకాశమంత యెత్తార్చినాను.

**4.b.** పుత్రుల్ నేర్చిన __________ జనకుల్ పోషింతురు.

**4.c.** చిరుతనగోడును తెలంగాణలో __________ అంటారు.

**4.d.** భీమపతి మందిరం అంటే __________ ఆలయం.

**4.e.** తిమ్మక్క రచన__________ ద్విపద.

ప్రశ్న సంఖ్య **5**: క్రింది పదాలకు సరియైన వ్యతిరేకార్థక బోధక పదాలను గుర్తించి రాయండి. **5 x 1 = 5 మా.**

**5.a.** ప్రశంసించు (తిట్టుట/పొగడుట)

**5.b.** ప్రగతి (అభివృద్ధి/తిరోగతి)

**5.c.** నిత్యం (అప్పుడుప్పుడు/ఎల్లప్పుడు)

**5.d.** పరోక్షంగా (ప్రత్యక్షంగా/ఎదురుగా లేకుండా)

**5.e.** సౌహార్ధం (స్నేహం/విరోధం)

ప్రశ్న సంఖ్య **6**: క్రింది పదాలలోని శబ్ధాలలోని ప్రకృతులకు వికృతులు మరియు వికృతులకు ప్రకృతులు రాయండి. **5 x 1 = 5 మా.**

**6.a.** గర్వం

**6.b.** విద్దె

**6.c.** మాణిక్యము

**6.d.** పువ్వు

**6.e.** పుణ్యము

ప్రశ్న సంఖ్య **7**: క్రింది పదాలకు పర్యాయపదాలు రాయండి. **5 x 1 = 5 మా.**

**7.a.** శంకరుడు

**7.b.** కుమారుడు

**7.c.** పక్షి

**7.d.** స్వర్గలోకము

**7.e.** మార్గము

ప్రశ్న సంఖ్య **8**: క్రింది పదాలకు నానార్థాలు రాయండి. **5 x 1 = 5 మా.**

**8.a.** ఉత్తరము

**8.b.** ఇంద్రుడు

**8.c.** మిత్రుడు

**8.d.** పక్షము

**8.e.** చాపము

ప్రశ్న సంఖ్య **9**: క్రింది జాతియాలను ఉపయోగించి మీ సొంత వాక్యాలు రాయండి. **5 x 1 = 5 మా.**

**9.a.** వేనోళ్లచాటు

**9.b.** ఒడిదుడుకులు

**9.c.** యుక్తి

**9.d.** మనసుపడుట

**9.e.** తెల్లపోవుట

## భాగం - ఆ

ప్రశ్న సంఖ్య **10**: ఈ క్రింది వాటిల్లో ఒక వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి వివరించండి. **2 మా.**

**10.a.** అడిగెదనని కడువడిజను.

**లేదా**

**10.b.** కామిత ప్రదాత గాంధీతాత.

ప్రశ్న సంఖ్య **11**: క్రింది పద్యపాదాల్లో ఒకదానిని ఎన్నుకొని గణవిభజన చేసి, అది ఏ పద్యపాదమో తెల్పండి. **2 మా.**

**11.a.** వ్రతముల్ దేవగురిద్విజన్మబుధసేవల్, దానధర్మాదులున్

**లేదా**

**11.b.** మదమడగించి భూపతి సమాజమునెల్లనునిన్ను గొల్వజే

ప్రశ్న సంఖ్య **12**: ఈ క్రింది వాటిల్లో ఏవేసి రెండు సమాస పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసం పేరు తెల్పండి. **2 x 1 = 2 మా.**

**12.a.** సభాప్రవేశము

**12.b.** వాఙ్మయ చరిత్ర

**12.c.** ముజ్జగములు

**12.d.** బలపరాక్రమాలు

ప్రశ్న సంఖ్య **13**: ఈ క్రింది వాటిల్లో ఏవేసి రెండిటిని విడదీసి, సంధి పేరు తెల్పండి. **2 x 1 = 2 మా.**

**13.a.** క్రీడోత్సవము

**13.b.** భీమేశ్వరాలయం

**13.c.** పతగేంద్రుడు

**13.d.** మదీయైక

ప్రశ్న సంఖ్య **14**: ఈ క్రింది భాషాంశాల్లో రెండింటిని వివరించండి. **2 x 1 = 2 మా.**

**14.a.** నామవాచకాలు

**14.b.** బహువచనం

**14.c.** క్రియలు

**14.d.** లింగం

ప్రశ్న సంఖ్య **15**: ఈ క్రింది వాటిలో రెండింటికి వ్యుత్పత్త్యర్థాలు రాయండి. **2 x 1 = 2 మా.**

**15.a.** అమరులు

**15.b.** ధనదుడు

**15.c.** ఖగము

**15.d.** క్షితిజాతము

ప్రశ్న సంఖ్య **16**: ఈ క్రింది అంశాల్లో ఒక్కదాన్ని ఎన్నుకొని వంద పదాలకు మించని వ్యాసం లేదా లేఖ రాయండి. **5 మా.**

**16.a.** ప్రపంచంలో ప్రాణికోటికి ప్రధానమైనది మనస్సు. నీ ప్రజ్ఞ, నీ ప్రగతి అన్నీ నీపైనే ఆధారపడి ఉన్నాయి. సమర్థిస్తూ వ్యాసం రాయండి.

**16.b.** మీకిష్టమైన ఒక కవి/కవయిత్రి గురించి రాయండి.

**16.c.** మీ కుటుంబానికి ప్రభుత్వపరమైన సంక్షేమ పథకాల్లో ఏదేని ఒక పథకం మీకు వర్తించేది ఇవ్వమని సంబంధిత అధికారికి ఒక అర్జీలేఖ రాయండి. .

**16.d.** మీ ఊరిలో జరిగే బోనాల ఉత్సవానికి రమ్మని ఆహ్వానిస్తూ మీ స్నేహితునికి ఒక లేఖ రాయండి.

ప్రశ్న సంఖ్య **17**: ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, క్లుప్తంగా భావాన్ని రాయండి / లేదా అపరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 మా.**

**17.a.** ఆత్మశుద్ధిలేని ఆచారమది యేల
భాండ శుద్ధిలేని పాకమేల
చిత్తశుద్ధి లేని శివపూజ యేలరా!
విశ్వదాభిరామ వినురవేమ !

**లేదా**

**17.b.** ఈ క్రింది విషయాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

నిర్ణీత పద్ధతుల్లోని పదాల వ్యాక్యాల నియమాలనే వ్యాకరణం అంటారు. మాటల నిధిని నిఘంటువు అంటారు. ఇంకోరకంగా చెబితే భాష అంటే నిఘంటు వ్యాకరణాల కలయిక అన్నమాట. వ్యాకరణకారుడు ఈ సూత్రాలను ఏర్పరుచుకొంటాడు. ఈ వ్యాకరణ సూత్రాలు నిర్మించుకోవడం ద్వారా భాషను మాట్లాడే వారు భాషావ్యవహారం చెయ్యగలుగుతున్నారని ఇటీవలి భాషా పరిశోధకులు నమ్ముతున్నారు. వ్యవహర్త భాషా ప్రయోగదీక్షతను అతడు నిర్మించుకొన్న వ్యాకరణమే మూలాధారం.

ఈ వ్యాకరణ స్వరూపాన్ని ప్రత్యక్షంగా దర్శించలేం. పరోక్షంగా గ్రహించాల్సిందే. అందుకే దీన్ని మనోవ్యాకరణం అంటాం.

**ప్రశ్నలు**

అ. వ్యాకరణమని దేన్ని అంటారు ?
ఆ. భాషను ఇంకోరకంగా ఏమని చెప్పవచ్చు ?
ఇ. వ్యవహర్త భాషా ప్రయోగ దక్షతకు మూలాధారం ఏది ?
ఈ. మనోవ్యాకరణం అంటే ఏమిటి ?

ప్రశ్న సంఖ్య **18**: ఈ క్రింది పద్యాల్లో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి **5 మా.**

**18.a.** ఇనవంశోద్భవుడైన రాఘవుడు, భూమీశాత్మజుల్, వేడ్కతో
డను వీక్షింప, మునీశ్వరుండలర, గోదండంబు చేనంది, చి
వ్వన మోపెట్టి, గునంబుపట్టి, పటు బాహాశక్తితో దీసినం
దునియెం జాపము భూరిఘోషమున, వార్ధుల్ మ్రోయు చందంబునన్!

**లేదా**

**18.b.** చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం
బదునుగ మంచికూర నలపాకము చేసిననైన నందు నిం
పొదవెడు నువ్వు లేక రుచిపుట్టుగ నేర్చునటయ్య భాస్కరా !

ప్రశ్న సంఖ్య 19: ఈ క్రింది వాటిల్లో **నాలుగు** ప్రశ్నలకు యాభై పదాల్లో సమాధానలు రాయండి. **4 x 3 = 12 మా.**

**19.a.** గరుత్మంతుడు వజ్రాయుధాన్ని గౌరవించిన విధమేది ?

**19.b.** సమాచార-సాంకేతిక రంగాల ప్రయోజనాల్ని తెల్పండి ?

**19.c.** దేవతలు నదికి ఏ విధంగా స్వాగతం పలికారు ?

**19.d.** ప్రహ్లాదుడు తన చదువును గూర్చి తండ్రికెలా వివరించాడు.

**19.e.** పౌర క్రీడలన్నీ కూడా మొదలు జానపద క్రీడలని వివరించండి.

**19.f.** విజయనగర సామ్రాజ్య స్థాపన, పతనం గురించి రాయండి.

**19.g.** శ్రీరాముడు శివుని విల్లు ఎక్కుపెట్టిన విధం విశదీకరించండి.

**19.h.** ఖద్దరుతో గాంధీజీ కలిగించిన సంచనలాన్ని పేర్కొనండి.

ప్రశ్న సంఖ్య 20: ఈ క్రింది వాటిల్లో **రెండు** ప్రశ్నలకు వందమాటల్లో సమాధానలు రాయండి. **2 x 6 = 12 మా.**

**20.a.** కృష్ణుడు బడి మానటానికి గల కారణాలను తెలుపుతూ, 'ఎందుకు పారేస్తాను నాన్న' సారాంశాన్ని క్లుప్తంగా రాయండి ?

**20.b.** లలితకళల ప్రయోజనాలను తెలియజేస్తూ, వానినెలా సాధించగలమో వివరించండి.

**20.c.** క్రీడల్లోని రకాలు పేర్కొని, మీకు తెల్సిన రెండు రకాల క్రీడల గురించి రాయండి.

**20.d.** గిరిజనుల సమస్యలకు గల కారణాలను - పరిష్కార మార్గాలను రాయండి ?